తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
20 డిసెంబర్ 2025
పేజీలు : 8




ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన

# సమస్యలు పరిష్కరించబడతాయి

రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వార్తా మెయిన్ పేజీలో

# 'సీపీఆర్'పై అవగాహన శిక్షణ



**వేములవాడ, డిసెంబర్ 19 (జనంసాక్షి)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం ప్రత్యేక సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వసతి గృహమైన భీమేశ్వర సదన్ పార్కింగ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, రక్షణ సిబ్బందికి అత్యవసర వైద్య చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చిన వైద్య నిపుణులు సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ (అనస్తీషియా) డా. నాగరాజన్ చాటవర్థి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. చీకోటి సంతోష్, డాక్టరు దివ్య, డాక్టరు రాకేష్‌లు శిక్షణను అందించారు. గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలను ఎలా కాపాడాలో వారు సోదాహరణంగా వివరించారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి చేతులతో గుండెపై ఒత్తిడి ఇచ్చే సరైన పద్ధతిని సిబ్బందికి నేర్పించారు. పాల్గొన్న సిబ్బంది మరియు అధికారులు ఈ శిక్షణలో ఆలయ ఉద్యోగులతో పాటు ఎస్పీఎఫ్ (ఎస్ పి ఎఫ్), హోంగార్డ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వయంగా ప్రాక్టీస్ చేశారు. ఆలయ అధికారులు డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణారావు, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. లయన్స్ క్లబ్ సభ్యులు చికోటి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ?భక్తుల భద్రతే ప్రాధాన్యం వేములవాడకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించే నైపుణ్యం సిబ్బందికి ఉండటం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శిక్షణ పొందిన సిబ్బంది భక్తుల ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారని వైద్యులు తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'పొలం బాట'

**కోనరావుపేట(జనంసాక్షి):**
విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ సెస్ ఏఈ దివ్య అన్నారు. కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో సెస్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం బాట కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పొలం బాట కార్యక్రమంలో లూజ్ లైన్లతో ఇబ్బందులు పడుతున్న రైతులకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసేందుకు పొలం బట కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా లేదా అనే అభిప్రాయాలను తెలుసుకోవడానికి రైతు పొలం బాట ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు ప్రతి రైతు విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. సెస్ విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని తెలిపారు వర్షాలు పడే సమయంలో విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎలాంటి మరమ్మతు చర్యలు చేపట్టరాదని, సొంతంగా ప్రయోగాలు చేయరాదని సూచించారు. విద్యుత్ సమస్యలపై అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




కమ్యూనిస్టు కంచుకోటలో

# కాంగ్రెస్ భారీ విజయం

❑ మార్పు కోరుకున్న ఇందుర్తి ఓటర్లు.. ❑ గతంలో కాంగ్రెస్ కు ఒక్కసారి కూడా సర్పంచ్ గా అవకాశం ఇవ్వని ప్రజలు ❑ 550మెజారిటీతో ఊహించని విధంగా ఇందుర్తి సర్పంచ్ ఫలితాలు.. ❑ సర్పంచ్ నరేందర్ ను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

**చిగురుమామిడి డిసెంబర్19 (జనంసాక్షి):**
గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ ఫలితాలు ఊహించని విధంగా వచ్చాయి.కమ్యూనిస్టు పార్టీ కంచుకోటగా ఉన్న ఇందుర్తిలో కొన్ని దశాబ్దాల కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు అవకాశం ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడంతోపాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి





నూతన గ్రామసర్పంచ్, వార్డు సభ్యులని

# సన్మానించిన కేటీఆర్

**ముస్తాబాద్ డిసెంబర్ 19 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ లను మరియు వార్డు సభ్యులను జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 32వ పార్టీ రాజన్ వర్ధంతి వేడుకలు



**గంభీరావుపేట డిసెంబర్ 19 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో స్వర్గీయ పాటి రాజమ్ 32వ వర్ధంతి వేడుకలను, విగ్రహ కమిటీ కో కన్వీనర్ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మ ృత్యుంజయం మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాపూర్ హాజరైనారు, వాళ్లు మాట్లాడుతూ, పాటి రాజం చేసినటువంటి సేవలు గంభీరావుపేట మండలంలో ఆ కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ కళాశాల, లింగన్నపేట గంభీరావుపేట మధ్య బ్రిడ్జి తీసుకొచ్చినటువంటి మహానీయుడు పాటీ రాజం ఆయన చేసిన సేవలు మరిచిపోలేము అని తెలిపారుఇట్టి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కటకం మ ృత్యుంజయం మా అనాధ స్వఛరేద సంస్థ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు పాటి రాజము గారి కుటుంబ సభ్యులు మరియు వార్డ్ మెంబర్లు గొల్ల సుశాంతిక రెడ్డి మల్ల రాజేనర్స్ అక్క పెల్లి బాలయ్య ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు యూరియా ఫోను ద్వారా కొనుగోలు కొరకు అవగాహన సదస్సు



గంభీరావుపేట డిసెంబర్ 19 (జనం సాక్షి ):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో రైతు వేదికలో శుక్రవారం రోజు మొబైల్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు జిల్లాస్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయి రైతులకు చూసుకునే సౌకర్యం ఈ యాప్ ద్వారా రైతుల తమ పంట వివరాలు సాగు విస్తీర?ం చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలా కంగా లెక్కించబడుతుందని బుకింగ్ పూర్తయిన వెంటనే ఐడి లభిస్తుందని ఐడి చూపించి యూరియా పొందచ్చని ముందస్తు బుకింగ్ సౌకర్యంతో పాటు అనుకూలమైన ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తల్లావుద్దీన్, ఏవో ప్రవీణ్ ముకుంద్, సందీప్ అజయ్ డీలర్లు రైతులు పాల్గొన్నారు

## రైతు సంఘం ఆధ్వర్యంలో సన్మాంచిన కథలాపూర్ పాలకవర్గన్ని



**కథలాపూర్, డిసెంబర్ 19,(జనం సాక్షి)**కథలాపూర్ మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు రెక్కల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కథలాపూర్ సర్పంచ్ న్యావనంది శేఖర్ ఉప సర్పంచ్ ప్రసాద్ వార్డు సభ్యులు రాకేష్. రాజేష్. హుస్సేన్ .రాజశేఖర్ .మరియు జలంధర్. బింగి సాయాబు తిక్క గంగారెడ్డి. అంజయ్య.. గంగాధర్. దేవేందర్. శ్రీకాంత్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గడ్డం భూమారెడ్డి మరియు రైతులు పాలుగోన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ సర్పంచ్‌కు సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ ను శుక్రవారం ఆటో యూనియన్ కార్యవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, కోశాధికారి జంగపల్లి తిరుపతి, సభ్యులు కాస రవి, సుంచు శ్రీను, దీకొండ రమేష్, మబ్బు వెంకటేష్, పెనుగొండ రామ్, రెబల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# “అహం”కారపు మాటలు మానుకో మాజీ సర్పంచ్

### ఓటమిని జీరి?ంచుకోలేక మాపై వ్యక్తిగత దూషణలు

### కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకారపు మహేష్



**తంగళ్ళపల్లి డిసెంబర్ 19(జనం సాక్షి).**ప్రజా తీర్పుతో ఓడిపోయిన తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్ నాపై వ్యక్తిగతంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకారపు మహేష్ అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తంగళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆరు లక్షలు చందా రాస్తే శిలాఫలకాన్ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. సర్పంచ్ గా వచ్చింది సేవ చేయడానికి అని చెప్పుకునే అతను కరోనా సమయంలో మానవతా ద ృక్పథంతో మేము సేవ చేస్తే విమర్శలు చేసింది నిజం కాదా. వేసవికాలంలో నీటి ఎద్దడి ద ృష్ట్యా ఇందిరానగర్ కాలనీవాసులు సర్పంచ్ హోదాలో ఉన్న మిమ్మల్ని అడిగితే నాకు ఓట్లు వేశారంటే అంటూ మహిళలను కించపరిచింది మర్చిపోయారా అని పేర్కొన్నారు. రామాలయం గుడి నిర్మాణానికి సహకరించింది, మార్కండేయ దేవాలయానికి ద్వారాల దాతలు మా తండ్రులు, తాతలేనని చెప్పారు. ఈ విషయం గ్రామ పెద్దలందరికీ తెలుసునన్నారు.ప్రతి ఏడు దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని దీన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సహకరిస్తారని మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత పాలకవర్గ వార్డు సభ్యులను నీచాతి నిచంగా మాట్లాడిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయన్నారు. అవసరమైనప్పుడు అన్ని బయట పెడతాము. రాజకీయంగా నా ఎదుగుదల చూసి ఓర్వలేక చేసిన అసత్య ఆరోపనలను ప్రజాక్షేత్రంలో నిరూపించాలని సవాల్ విసిరారు. దోపిడీ పాలనను అంతమొందించి ప్రజాపాలనవైపు గ్రామ ప్రజలు మొగ్గు చూపారని అన్నారు. ఓటమిని జీరి?ంచుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండపడ్డారు. రావణ పీడ వదిలిందని ఇక లక్ష్మీరాజ్యమే తంగళ్ళపల్లి ప్రజలు మునుముందు చూస్తారని జోష్యం చెప్పారు. మరొక్క మారు పసలేని విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మాపై చేసిన వ్యాఖ్యలపై చట్టపరంగా చర్యలు తీసుకొని న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చుక్క శేఖర్, ఎగుర్ల ప్రశాంత్, పయ్యావుల అభినయ్,మనీ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పట్నాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం శాలపల్లె గ్రామంలో మండల భీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్ నివాసంలో నిర్వహించిన మల్లన్న స్వామి వారి కల్యాణ మహొత్సవం (మల్లన్న పట్నాలు) కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట పెంచికల్ పేట సర్పంచ్ పల్లె నారాయణ, బిఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మీమల్లు, కొండ వెంకటేష్, బొమ్మగాని అనిల్ గౌడ్, జాబ్ సతీష్ తదితరులు ఉన్నారు.

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగ ృహాలో నియోజకవర్గంలోని కాటారం ,మహాముత్తారం, మహదేవ్ పూర్ మండలాల్లోని పలు గ్రామపంచాయతీల్లో విజయం సాధించిన సర్పంచ్ లను ఆయన, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిణి రాకేష్ లతో కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందని తేలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికలు చెంప పెట్టులాంటివని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని ఆయన దీమా వ్యక్తం చేశారు.

# జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 19 (జనం సాక్షి)** ఈనెల 21న ఆదివారం రోజున జడ్పీ హెచ్ఎస్ హనుమాజీపేట, వేములవాడ మండలం సిరిసిల్ల జిల్లా సీనియర్ మెస్ కబడ్డీ జట్ల ఎంపికలు జరుగుతాయని జిల్లా మెస్ మోడ్రన్ కబడ్డీ అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తడుకల నరేష్ లు తెలిపారు. మోడ్రన్ కబడ్డీలో పాల్గొనే క్రీడాకారులు తమ పేరును రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. వివరాలకు నరేష్ 96034056 80 శ్యాంసుందర్ 9963 86 95 12 సంప్రదించాలని వివరించారు. ఈనెల 26 నుండి ఖమ్మం జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## కుటుంబ భరోసా పథకంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సభ్యత్వం తీసుకోవాలి

**కమ్మర్పల్లి19డిసెంబరు(జనంసాక్షి)**మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర సలహాదారుడు కేదార్ రెడ్డి, మరియు సౌత్ ఇండియా ఫోటో వీడియో గ్రాఫర్స్ రిప్రజెంటివ్ పూజ డిజిటల్స్ అధినేత రాజేష్ రెడ్డి పాల్గొని ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రతి మండలంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ తప్పకుండా ఏర్పాటు చేసుకుని రాష్ట్ర అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవాలని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీలో వస్తున్నటువంటి అధునాతన పద్ధతులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నాణ్యమైన ఫోటోగ్రఫీని కస్టమర్లకు అందిస్తూ ఫోటోగ్రఫీలో ప్రతి ఫోటోగ్రాఫర్ ఒక్క ప్రత్యేకతనుతో కలిగి ఉండే విధంగా ఫోటోగ్రఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లుక్కా గంగాధర్,అధ్యక్షులు వంగరి రవీందర్,ఉపాధ్యక్షులు ,వినయ్,ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పసుపుల లింగమూర్తి, కోశాధికారి నర్సయ్య, కార్యవర్గ సభ్యులుుండలంలోని అన్ని గ్రామాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.



# జిరాంజి బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి




**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 19 (జనం సాక్షి)**గ్రామీణ ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టే జిరాంజి బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు గుంటి వేణు, బుర్ర మల్లేశం లుడిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో గతంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందన్నారు.గ్రామీణ పేదలకు ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగానే ఆ పథకాన్ని రద్దుచేసి నూతనంగా వి.బి జీ రామ్ జి పేరుతో కేంద్రం తీసుకొచ్చిన కొత్త బిల్లు ఉపాధి హామీ బిల్లును పూర్తిగా నీరుగార్చే విధంగా ఉందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం నుండి 90% నిధులు వచ్చేవని కానీ ప్రస్తుతం నూతన బిల్లులో కేంద్రం నిధులు 60 శాతం రాష్ట్రం నిధులు 40 శాతం అని ప్రకటించడం చాలా దుర్మార్గమని ఈ దీనివల్ల రాష్ట్రాలపై మరింత అదరపు భారం పడే అవకాశం ఉందని 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని చెప్పినా కూడా పనుల పర్యవేక్షణ మాత్రం పూర్తి అధిపత్యాన్ని కేంద్ర ప్రభుత్వం చలాయించే విధంగా ఈ బిల్లు రూపొందించిందని అదే క్రమంలో టెక్నాలజీ పేరుతో కూలీల పని దినాలలో కోతపెట్టేందుకు కుట్ర చేస్తుందని ఆధార్ ఆధారిత చెల్లింపులు డిజిటల్ హాజరుతో ఇప్పటికే కూలీలు సతమతమవుతూ ఉంటే కొత్త బిల్లులో బయోమెట్రిక్ ధ్రువీకరణ జియో స్పెషల్ టెక్నాలజీని తప్పనిసరి చేయనున్నారని వ్యవసాయ కూలీలు వృద్ధులకు బయోమెట్రిక్ పడడం ఎంతో కష్టమో తెలిసినా ప్రభుత్వం ఈ నిబంధనపెట్టి పథకం నుంచి పేదలకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తుందని వారు అన్నారు. ఏది ఏమైనా కేంద్రాల అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని అదే క్రమంలో గ్రామీణ పేదలకు జీవనాధారంగానున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల పని దినాలకు పెంచాలని, రోజుకు 600 వేతనంతో పని కల్పించాలని, పనిచేస్తున్న చోట మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, లేకుంటే రానున్న రోజుల్లో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతం రవి, సోమ నాగరాజు, మంత్రి చంద్రయ్య, గాజుల లింగం, గుండేటి భాస్కర్, చందు, రాజన్న, బాలరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వీణవంక డిసెంబర్ 19 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని వీణవంక మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య,బిఆర్ఎస్వి నాయకులు మ్యాడగోని భరత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినవేడుకలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లో వారి స్వగ్రామంలో కొన్ని దశాబ్దాల నుండి పేదలకు నేనున్నానని నిరుపేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నారు.వారి స్వగ్రామంలో ప్రతి కార్యక్రమానికి ముందుంటూ ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఆ భగవంతుడు ఇంకా వారికి ఆశిషులతో నిండు నూరేళ్ల పాటు సల్లగా ఉండాలని మనసారా కోరుకుంటు జన్మదినం ఘనంగా నిర్వహించి అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తిప్పని ప్రశాంత్,గౌడ సంఘం అధ్యక్షులు చేపూరి మొగిలి,వార్డ్ మెంబర్లు రమేష్,అశోక్, విద్యార్థి నాయకుడు ఒల్లాల శ్రీకాంత్ గౌడ్,అరవింద్ శ్రీకాంత్ రమేష్ శ్రీనివాస్,అభిలాష్,మహేందర్, బిఆర్ఎస్వి నాయకులు.. కుమార్,శ్రావణ్,సాయికుమార్ సాయిరాం,రాకేష్,అభిలాష్,అజయ్, దీపక్ రెడ్డి,వినయ్ తోపాటు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఎన్ఎస్ యుఐ సాలూర మండల అధ్యక్షులు పీరాజీ



**బోధన్, డిసెంబర్ 19 ( జనం సాక్షి )** : సాలూర మండల ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు కాట్వాటే పీరాజీ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక పార్టీని వీడి గులాబీ గూటికి చేరినట్లు ఆయన స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలను కలుపుకుంటూ ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే షకీల్ సూచించారు. ఆయన వెంట నాయకులు పెరుక రామకృష?, లోకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తాపీ కార్మిక సంఘం అధ్యక్షులుగా దామ శ్రీనివాస్ ఏకగ్రీవం



**చిగురుమామిడి డిసెంబర్19 (జనంసాక్షి):** మండలంలోని నవాబుపేట గ్రామ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులుగా దామ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.శుక్రవారం గ్రామంలో జరిగిన తాపీ కార్మిక సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా దామ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ చెప్పారు.తాపీ కార్మిక సంఘం అభివృద్ధి కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.నవాబుపేట తాపీ కార్మిక సంఘంలో దాదాపు 100మంది కార్మికులు ఉన్నారని చెప్పారు.ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా ఐక్యతతో అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.తనపై నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులకు అందరికీ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పేరపల్లి ఉపసర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఎరుకల పల్లవి శుక్రవారం మంథని పట్టణం రాజగృహాలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. పల్లవికి పుట్ట మధు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెరపల్లి 6 వార్డ్ మెంబర్ ఆకుల సరిత – రమేష్, ఎరుకల లక్ష్మణ్ లు పాల్గొన్నారు

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు



**ముస్తాబాద్ డిసెంబర్ 19( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు హరితారాన్ని ప్రతిష్టకంగా తీసుకున్న కార్యక్రమం ప్రతి గ్రామంలో మొకలు, నాటి చెట్లను పెంచి వాతావరణాన్ని కాలుష్యం లేకుండా చేయలేని ఒక సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఓ పక్క కొంతమంది పచ్చని చెట్లపై గొడ్డలి వేటు వేస్తూ చెట్ల నరికి వేయడం జరుగుతుంది సంబంధించిన అధికారులు పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు రోడ్డు పక్క ఉన్నటువంటి హరిత హారం చెట్లను కాపాడవలసిన బాధ్యత అధికారులే అంటున్నారు గ్రామస్తులు

# సింగరేణి డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి




**గోదావరిఖని, జనం సాక్షి :**సింగరేణి ఆవిరావే దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే వేడుకలను గుర్తింపు సంఘం ఏఐటియుసి బహిష్కరిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గత ఇరవై సంవత్సరాలుగా డిసెంబర్ 23 న ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆవిరావే దినోత్సవ వేడుకలను, కుదించేవిధంగా నిధులు విడుదల చేస్తూ యాజ మాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దీన్ని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి ఆవిరావే దినోత్సవం రోజున జరిగే వేడుకలకు కార్మికులు మరియు వారి కుటుంబాలు, ప్రదర్శన లు ఇచ్చే కళాకారులు ఎంతో సంతోషంగా ఆనందంగా ఈ వేడుకల్లో పాల్గొంటారని, వేడుకలను కుదించేవిధంగా వాటి నిర్వహణ కోసం 30 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చుల కోసం అతి తక్కువ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. యాజమాన్యం ఆవిరావే దినోత్సవం సందఠరేగా డిసెంబర్ 23 న జరిగే వేడుకలకు చేశారు, లేకుంటే గుర్తింపు సంఘం ఏఐటియుసి ఈ వేడుకలను బహిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు కన్నం తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

**రాయికల్ డిసెంబర్ 19(జనం సాక్షి):**రాయికల్ మండల కమిటీ శుక్రవారం రోజున జిల్లా అధ్యక్షులు గుర్రం రత్నాకర్ మరియు ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. అధ్యక్షులుగా ముద్దం దశకుమార్ ఉపాధ్యక్షుడు మేదిని జలంధర్ అమ్ముల శ్యామ్ ప్రధాన కార్యదర్శి దారా నరేష్ కోశాధికారి బత్తుల నరసయ్య మరియు మహిళా అధ్యక్షురాలు అన్నపు పద్మ, కార్యవర్గ సభ్యులుగా జంపాల పద్మ, లావణ్య, నీరటి అంజలి సుచిత్ర నాహేథ భాను, తొగరి రాజేందర్,బైరి సుధీర్, వంకరి శ్రీనివాస్, ఎన్నుకోబడినది. కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**చొప్పదండి, డిసెంబర్ 19( జనం సాక్షి):**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్న ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అదుతేమైన వైద్య సేవలను అందిస్తున్నాయని, సామాన్య ప్రజలు ప్రసూతి సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృషా?రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది గసికంటి సోనియా-కుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అదుతేమైన జానపద పాటలు రాసిన సోనియా గారు ప్రభుత్వ వైద్యంపై భరోసాతో, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యమైన ప్రసూతి సేవలను సమాజంలో ప్రచారం కల్పించడానికి ఇక్కడ బాబుకు జన్మనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.అదే బాటలో విద్యావంతులు, యువత సామాన్యులను ప్రోత్సహించాలని కోరారు.గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్ , హుజురాబాద్ సహా జిల్లాలోని వివిధ ప్రధాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సి ఎస్ ఆర్ తదితర నిధులు ద్వారా 15 కోట్ల విలువ చేసే వివిధ పరికరాలు అంబులెన్సులు బెడ్లు కిట్లు అందజేశారని కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులు జిల్లా ఆరోగ్యశాఖకు రావడం ఆనందకరమని జిల్లాలోని వివిధ పరిశ్రమలు దాతలు, నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఆదర్శంగా ఇదే బాటలో నడుస్తూ ఆసుపత్రులకు సహాయం చేయాలని కృషా?రెడ్డి కోరారు.అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం శ్రమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. 24 గంటల పాటు గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ కేంద్రాలకు రావాలని ఈ సందఠరేగా వైద్యురాలు శ్రీమతి అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట గ్రామ సర్పంచిగా గెలుపొందిన ప్రభుదాస్‌ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు



**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :** జూలపల్లి మండలంలోని కుమ్మరి కుంట గ్రామానికి నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ ప్రభుదాస్ మర్యాదపూర్వకంగా మాజీలి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కుమ్మరి కుంట గ్రామ సర్పంచ్ ప్రభుదాస్ ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ మల్లేశం, బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు..

## పెద్దకల్వల నూతన సర్పంచి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,డిసెంబర్ 19(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం పెదకల్వలగ్రామంలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ గ్రామ సర్పంచులు మరియు వార్డ్ మెంబర్స్ మర్యాదపూర్వకంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దకల్వల గ్రామ సర్పంచ్: పోల్ రాజు యాదవ్ ం కనకమ్మ, ని శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచులు నిబద్ధతతో పని చేయాలని, బిఆర్ఎస్ పార్టీ విధానాలను గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచించారు.
ఈ కార్యక్రమంలో సలేంద్ర రాములు, అంజయ్య,అజయ్, రావి, లింగయ్య, శ్రీనివాస్,సాయి, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు...

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనం సాక్షి) : వార్డులలో పలు పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్ శుక్రవారం పరిశీలించి, వార్డులలో చెత్తను గాని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, ఇళ్లలోని చెత్తను రోడ్లపై ఇష్టానుసారంగా పడవేయకుండా తడి పొడి చెత్తగావేరుచేసి వార్డులోకి వచ్చే స్వఛ్ఛ ఆటో ట్రాలీలకి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో,పాటు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ సర్పంచ్ గు డుగుల సతీష్ కు ఘన సన్మానం



సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనం సాక్షి) : మండలంలోని నారాయణపూర్ గ్రామ సర్పంచిగా ఘనవి జయం సాధించిన గుడుగుల సతీష్ ను తొగరాయి మాజీ సర్పంచ్ క్యా దాసి పద్మా చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ శుభాకాంక్షలు తెలిపి వేర్వేరుగా ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుగుల సతీష్ నారాయణపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గుడుగుల సతీష్ అన్ని వర్గాల నాయకుడని, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆకుల రాజన్న తదితరులు ఉన్నారు.

# చదువుపై విరక్తి చెంది విద్యార్థి మృతి



**వీణవంక డిసెంబర్ 19 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని రామకృషా?పూర్ గ్రామానికి చెందిన పోతరాజు రామచంద్ర (14) అనే బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. మృతుడు రామచంద్ర పదవ తరగతి చదువుతూ వీణవంక మండల కేంద్రంలోని కేరళ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేస్తున్నాడు. రామచంద్రకు చదువుపై ఆసక్తి తక్కువగా ఉండడంతో అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లకపోవడం జరుగుతుండేది. ఈ నేపథ్యంలో మృతుని తల్లిదండ్రులు చదువుపై శ్రద్ధ పెట్టాలని మందలించేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోగత నెల 19-11-2025 ఉదయం రామచంద్రను అతని అన్న పూర?చంద్ర వీణవంకలోని కేరళ స్కూల్‌లో డ్రాప్ చేసి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడికి వాంతులు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వారు అక్కడికి చేరుకుని రామచంద్రనుజమ్మికుంటలోని దీక్షిత హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆర్.జి. హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి,అక్కడి నుంచి మెరుగైన చికిత్స కొరకు యశోద హాస్పిటల్, హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయిన రామచంద్ర,కొద్ది రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురవడంతో తిరిగి కరీంనగర్.లోని ఆర్.జి. హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ తేదీ 19-12-2025 తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో రామచంద్ర మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. ఈ ఘటనపై మృతుని తండ్రి భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ,తన కుమారుడు స్కూల్ చదువుపై ఆసక్తి లేక తనంతట తానే ఏదో క్రిమిసంహారక పురుగుల మందు తాగి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి వెల్లడించారు.

# ప్రజా సేవకుడు కోదాటి సాయి కిరణ్

**చిన్న వయసులోనే అల్లిపూర్ గ్రామ సర్పంచిగా ఎన్నిక!**
**యువకునికి పట్టం కట్టిన అల్లిపూర్ గ్రామ ప్రజలు!**
**ప్రజల ఆశీర్వాదం మరువలేనిది!**
**అల్లిపూర్ గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా!**



**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనం సాక్షి) :** అతి చిన్న వయసులోనే సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొంది అందరి మన్ననలను పొందుతున్నారు అల్లిపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన యువ నేత కోదాటి సాయి కిరణ్. సాయి కిరణ్ మొదటి నుండి గ్రామంలో అన్ని వర్గాలతో కలుపుగోలుగా ఉంటూ, యువతకు అందుబాటులో ఉంటూ, అల్లిపూర్ గ్రామ సర్పంచ్ ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కావడంతో, కోదాటి సాయికిరణ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసి భారీ మెజార్టీతో గెలుపొంది మండలంలోని అతి చిన్న వయసుగల సర్పంచ్గా ఎన్నికయ్యాడు. అల్లిపూర్ గ్రామ ప్రజలు యువకుడైన కోదాటి సాయి కిరణ్ వైపే ముగ్గు చూపి ఆదరించి ఓట్లు వేశారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ, అల్లిపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి ఒక్క హామీని చిత్తశుద్ధితో నెరవేర్చుతానని తెలిపారు. తనను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించిన అల్లిపూర్ గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, అల్లిపూర్ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కారం చేయడానికి ముందుంటా నన్నారు. ప్రజలకుప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు అమలు చేస్తామని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని,కోదాటి సాయికిరణ్ స్పష్టం చేశారు.

## రెండవసారి సర్పంచ్గా గెలుపొందిన వీర గొని రమేష్ గౌడ్ కు ఘన సన్మానం



**సుల్తానాబాద్,డిసెంబర్ 19(జనం సాక్షి)** : మండలంలోని గర్రెపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఘణ విజయం సాధించడంతో శుక్రవారం గర్రెపల్లి గ్రామంలోని వివిధ వర్గాల ప్రజాప్రతినిధులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువా తలపాగాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండవసారి గెలుపొందిన సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ గ రెపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధి పనులే తిరిగి రెండవసారి వీరగోని రమేష్ గౌడును ప్రజలందరూ ఆదరించి గెలిపించారన్నారు. రానున్న రోజులలో గర్రెపల్లి గ్రామం మరింత అభివృద్ధి పథంలోకి వెళుతోందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుబ్బుల నవీన్, కుందేళ్ళ తిరుపతి జెట్టి రాజేశ్వరి కుందేళ్ళ శ్రీను కుందేళ్ళ తిరుపతి కుందేళ్ళ మహేష్ కుందేళ్ళ లచ్చయ్య జెట్టి దినేష్ జెట్టి సంపత్ తో పాటు మాజీ ఉపసర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి సర్పంచ్ దంపతులకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవల గెలుపొందిన పోల్దాసరి వనిత - సాయికుమార్ లను శుక్రవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఏఎన్ఎం మెటిల్డా ,ఆశా కార్యకర్తలు,లావణ్య, రమాదేవి ,శాలువతో సన్మానించారు.

# ఉప సర్పంచులు వీరే

**ముస్తాబాద్ డిసెంబర్ 19 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలో ఎన్నికైన నూతన వార్డు సభ్యులను ఉప సర్పంచులుగా ఎన్నుకున్నారు. 22 గ్రామాలలో అవును గ్రామానికి చెందిన నక్కల రాజు, బందనకల్ సుమన్, ఈ కోడ్ రంజిత్ కుమార్, చిప్పలపల్లి గాద్చర్ల శ్రీనివాస్, గన్నె వారి పల్లె కోదాటి రాజు, గోపాల్ పల్లె వేణు కుమార్, గూడెం భవిత, గూడూర్ ప్రభాకర్, కొండాపూర్ పరుశరాములు, మద్దికుంట మల్లేశం, మైనుకుంట బాలరాజ్ గౌడ్, మొర్రాపల్లె ఆనంద్ బాబు, ముర్రాపూర్ రవికుమార్, ముస్తాబాద్ తాళ్ల విజయ్ కుమార్, మామాపూర్ కొమురయ్య, పోతుగల్ కోల కృష?, రామలక్ష్మం పల్లె రామస్వామి, రామ్ రెడ్డి పల్లె మల్లయ్య, సేవలల్ తండా వేణు, తేర్లుమది కనుకవ్వ, తుర్కపల్లి వెంకటేష్, వెంకట్రావు పల్లె వినోద్ లను ఎన్నుకున్నారు

# కార్యకర్తలు అధైర్య పడవద్దు అండగా ఉంటా

**తెలంగాణలో ఆంధ్ర పాలకుల పెత్తనం**

**బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్**

**సబ్ కలెక్టర్ తీరుపై మండిపాటు**





**బోధన్, డిసెంబర్ 19 ( జనంసాక్షి ) :** భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అధైర్య పడవద్దని వారికి అండగా నేను ఉంటానని భారస కార్యకర్తలకు నాయకులకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ భరోసా ఇచ్చారు. శుక్రవారం రోజున బోధన్ పట్టణంలోని తన స్వగృహంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో భరోసా కార్యకర్తలు సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన వారికి వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారికి సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాకు బోధన్ అడ్డాగా మారిందని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాబోవు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలలో తమ నాయకులు కార్యకర్తలు పోటీ చేసి విజయం సాధించి జిల్లా పరిషత్ పై జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారికి సైతం అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా, బీఆర్ఎస్ నాయకులు గిర్ధవర్ గంగారెడ్డి, వెంకటేశ్వర దేశాయి, పెరిక రామకృష్ణ, లోకం శ్రీనివాస్, సత్యవతి, గెలుపొందిన సర్పంచులు, వార్డు మెబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న బోధన్ సబ్ కలెక్టర్**

బోధన్ సబ్ కలెక్టర్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ అధికారులపై నమ్మకం పోగొట్టుకునే విధంగా వ్యవహరిస్తున్నారని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆరోపించారు. బోధన్ నియోజకవర్గంలో ఇసుక, దౌర్జన్యం జరుగుతున్నప్పటికీ సబ్ కలెక్టర్ స్పందించిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. మంగల్ పాడ్ సర్పంచ్ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థికి అన్యాయం జరిగిందని సబ్ కలెక్టర్ కు చెప్పినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ లో ప్రజలకు మెరుగైన పాలన అభివృద్ధి కోసం పాటుపడాలని స్పష్టంగా చెప్పి పదవి చేపట్టిన సబ్ కలెక్టర్ నేడు ప్రజలకు న్యాయం చేయకపోవడంతో పాటు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ విధులు నిర్వహించడం సమంజసం కాదన్నారు.




# నాట్లు వేసే సమయానికి రైతుబంధు పడలేదు..

- ❍ కుందనపల్లి కట్టకాడికిపోతే దాడులు..
- ❍ ఎమ్మెల్యే వేల కోట్ల అక్రమ సంపాదన మీద పడ్డడు..
- ❍ సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే విషయం తెలువాలి..
- ❍ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరిష్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :** నాట్లు వేసే సమయానికి రైతుబంధు పడలేదని..రైతులు అంటే అమితమైన ప్రేమ అంటూ స్థానిక ఎమ్మెల్యే అంటున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరిష్‌రెడ్డి అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన రూ.10 కోట్లు ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సికి పెట్టాడని హరిష్‌రెడ్డి ఆరోపించారు.అసలు ఇండియాలో ఫుట్‌బాల్ క్రీడాలేనేలేదన్నారు. కేవలం సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మనుమడు, ఆయన అన్నకొడుకు, మక్కాన్‌సింగ్ కొడుకు, మక్కాన్ వియ్యపురాలుకు మాత్రమే ఫుట్‌బాల్ ఆటకు డబ్బులు పెట్టారన్నారు.కనీసం ఫ్లెక్సిలో కూడా సింగరేణి లోగోను చిన్నగా కనబడకుండా పెట్టారని హరిష్‌రెడ్డి ఆరోపించారు. దుబారా ఖర్చు సింగరేణి కార్మికులకు తెలియాల్సిన అవసరముంద న్నారు. స్థానిక ఎమ్మెల్యే వెయ్యి కోట్లు అక్రమంగా సంపాదించాలని కంకణం కట్టుకున్నారని హరిష్‌రెడ్డి అన్నారు.బూడిద దందా.. ఇసుక దందా ఇలాంటివి అనేక అక్రమ సంపాదన ద్వారా వెయ్యి కోట్లు సంపాదించుకోవాలని చూస్తున్నారన్నారు.అన్ని విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరముందన్నారు.సింగరేణి కార్మికులకు ఇస్తానన్న ఇళ్ల మీద దృష్టిపెట్టాలన్నారు.ఎన్టీపీసీ ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్యే అనుచరులు బూడిద దందాలో నిమగ్నమయ్యారన్నారు. ఎమ్మెల్యే చెప్పే మాటలు నిజం కాదని, దాని చాటుమాటున వేల కోట్ల అక్రమ సంపాదిన మీద పడ్డాడని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కాలుష్యకోరల్లో ఉందన్నారు. ఇక్కడ ఉన్న పరిశ్రమలు చాలవన్నట్టు మరో 800మెగావాట్ల థర్మల్ పవర్‌ప్రాజెక్టును తీసుకవస్తున్నాడని,ఈ ప్రాజెక్టు కేవలం కమీషన్లు దండుకోవడానికేనని హరిష్‌రెడ్డి ఆరోపించారు.ఆ ప్రాజెక్టులో కేవలం వంద మంది ఉద్యోగులు మాత్రమే పనిచేస్తారని, దానికి ఆ ప్రాజెక్టును ఇక్కడ ఎందుకు నిర్మిస్తున్నారన్నారు.ఇక్కడి సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే విషయం తెలియాలని చెప్పడం జరుగుతుందన్నారు.ఇవన్ని చెబితే ఎమ్మెత్యే పెంపుడు వ్యక్తులతో తిట్టిస్తడని అన్నారు.ఉపాధి కోసం లండన్, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాలకు వెళ్తారన్నారు. దాని లో భాగంగానే నేను అమెరికాకు వెళ్లానన్నారు.అంతమాత్రన అక్కడే ఉంటాడని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే అను చరులు బూడిద సొమ్మును దున్నపోతుల్లా మేస్తున్నారని హరిష్‌రెడ్డి అన్నారు.పాలకుర్తి,అంతర్గాం మండలాల్లో 30 గ్రామాలున్నాయని ఇప్పటి వరకు రైతుబంధు పడలేదన్నారు.కేసీఆర్ హయాంలో 15 రోజుల ముందుగానే రైతుబంధ పడేదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు జాహిద్‌పాషా, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు ముందువరుస స్థానం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి, టీఎన్జీవోల, టీజీవోల కృతజ్ఞతలు..**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్19 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్థవంతంగా విజయవంతంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి, టీఎన్జీవోల సంఘం, టీజీవోల సంఘం ల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్వి జయంగా ఎన్నికలను నిర్వహించి నందుకు జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు కంచుకోటలో కాంగ్రెస్ భారీ విజయం

చింతపుల నరేందర్ స్థానికంగా ఉండడం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు మరింత బలాన్ని చేకూర్చాయి.ఇందుర్తి గ్రామ ప్రజలు గతంలో ఎన్నడూ కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బలపరిచిన అభ్యర్థికి అవకాశం ఇవ్వలేదు.గతంలో సిపిఐ పార్టీకి చెందిన వేముల వెంకటరాజం,అందే స్వప్న,అందె స్వరూపలు సర్పంచ్ లుగా,ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా సైతం గెలుపొందారు.15సంవత్సరాల పాటు సిపిఐ పార్టీకి చెందిన సర్పంచ్ లే ఇందుర్తి గ్రామపంచాయతీపై జెండా ఎగురవేశారు.అటు రాష్ట్రంలో,ఇటు కేంద్రంలో సిపిఐ పార్టీకి అధికారం లేకపోవడంతో గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని చర్చించుకున్న గ్రామస్తులు మార్పును కోరుకున్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు అండదండలతో ఇందుర్తి గ్రామానికి అధిక నిధులు ఇస్తారని,ఇందుర్తి గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తారన్న ఆశ,ఇందుర్తి వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తారన్న నమ్మకంతో చింతపుల నరేందర్ పటేల్ కు ఊహించని విజయాన్ని ఓటర్లు అందజేశారు.గ్రామం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు రావాలంటే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ ను గెలిపిస్తే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఓటర్లు ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింతపుల నరేందర్ 550మెజారిటీతో సిపిఐ పార్టీ అభ్యర్థిపై గెలుపొందారు.ఐదుగురు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోగా,సిపిఐ పార్టీ బలపరిచిన అయిదుగురు,బిజెపి పార్టీ నుండి ఇద్దరు వార్డు సభ్యులు గెలుపొందారు.ఇద్దరు బిజెపి వార్డు సభ్యులు,సిపిఐ పార్టీకి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు కలిసి మొత్తం ఏడుగురుతో సిపిఐ పార్టీకి చెందిన చింతపుల అనిల్ ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఇందుర్తి గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుస్తారన్న నమ్మకం సిపిఐ పార్టీ నాయకత్వానికి బలంగా బలంగా ఉండేది.సిపిఐ నాయకుల ఆశలను ఓటర్లు,ప్రజలు అడియాశలు చేశారు.లోకల్..నాన్ లోకల్ అనే విషయంపై గ్రామంలో జోరుగా చర్చ జరిగింది,స్థానికంగా ఉండే అభ్యర్థిని ఎన్నుకుంటే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,మంచి చెడులకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకుంటే బాగుంటుందనే ఆలోచనతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఏదిఏమైనా ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఎంతమంది పోటీ చేసిన గెలిచేది ఒక్కరేనని అది గుర్తించి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రజలు కోరుతున్నారు.తనపై నమ్మకంతో తనను అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ చింతపూల నరేందర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందేలా చూస్తానని చెప్పారు. ప్రభుత్వ నుండి వచ్చే ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయకుండా ప్రతి పైసలు అభివృద్ధికి వినియోగిస్తామని సర్పంచ్ నరేందర్ చెప్పారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకొని,గ్రామ అభివృద్ధిపై,కొత్త మండలం ఏర్పాటుపై,బ్రిడ్జి నిర్మాణంపై చర్చించినట్లు సర్పంచ్ నరేందర్ పేర్కొన్నారు.



# పంచాయతీ ఎన్నికలతో మరోసారి బిఆర్ఎస్ సత్తా ఏంటో చూపించారు

**రాబోయే ఎన్నికల్లో కూడా మరింత ముందుకు వెళ్తాం**

**వేములవాడ బి ఆర్ ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు**

**కథలాపూర్, డిసెంబర్ 19,(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి గులాబీకి పట్టంకట్టి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా ముందుకు వెళ్లి గులాబీ బలాన్ని చూపించాలని కథలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. ముందుగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్లకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వపరిపాలన అందించాలని, ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేసి గెలిపించాలని వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధి ముందుండాలని తెలిపారు. అలాగే రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో మరింత ముందుకు వెళ్లాలని, ఇప్పటి నుండే అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటి జిల్లా జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఓడిపోయిన సర్పంచులు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా రాబోయే ఎన్నికలకు మరింత శక్తివంతంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.







ఈ సమావేశంలో గెలుపొందిన తాజా బి ఆర్ ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల విజేతలకు అభినందన సభ

**రాయికల్ డిసెంబర్ 19 (జనంసాక్షి):**
రాయికల్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిపూర్ ఉపసర్పంచ్‌గా గెలుపొందిన మూగల సంజీవ చారి, మైతాపూర్ వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన తోగిటి నవీన్‌లను ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర్ణకార సంఘానికి చెందిన సభ్యులు విజయం సాధించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతి, మండల స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పొలాస చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మాచారి, బులియన్ ప్రధాన కార్యదర్శి తోగిటి ప్రసాద్, బులియన్ కోశాధికారి శ్రీరాముల గంగాధర్‌తో పాటు మండల స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఊటుపెల్లిలో క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు

**కథలాపూర్,డిసెంబర్ 19,(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం లోని ఊటుపల్లి గ్రామం లో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు, ఈనెల 21 డిసెంబర్ ఆదివారం రోజున ఉదయం 7:00 గంటలకు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీల కొరకు జిల్లా స్థాయి సెలక్షన్ కం టోర్నమెంటు, ఊటుపల్లి మాజీ గ్రామ సర్పంచ్ కీ " శే "లు. గా జెల్లీ బుచ్చి రాజం స్మార కార్థం, నిర్వహిస్తున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు ఈ పోటీలో ముఖ్య ఉద్దేశం మారుమూల గ్రామాల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలని విద్యార్థులను చిన్నతనం నుండి క్రీడలపై దృష్టి సారించేలా కృషి చేయాలని ఉద్దేశంతో ఈ గ్రామంలో నిర్వహిస్తున్నాము బాలబాలికలకు యువతీ యువకులకు రన్నింగ్ పోటీలు. 16 /18/20/సంవత్సరాల అబ్బాయిలకు మరియు అమ్మాయిలకు వీరికి రెండు కిలోమీటర్ల రన్నింగ్ మరియు ఆరు కిలోమీటర్లు మరియు నాలుగు కిలోమీటర్లు మరియు 8 కిలోమీటర్లు మరియు ఆరు కిలోమీటర్లు పది కిలోమీటర్లు ఈ పోటీలు బాల బాలికలు యువతీ యువకులు నిర్వహించబడును ఈ కార్యక్రమంలో గజల్లి రాందాస్, కొమురయ్య, అంజయ్య ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# జాగృతిలోకి భారీగా చేరికలు

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాగృతి కృషి చేస్తుంది
- కలువల ప్రాజెక్టు పునఃనిర్మాణం కోసం జాగృతి పోరాటం చేస్తుంది
- జాగృతిని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేస్తాం
- గుంజపడుగు హరి ప్రసాద్
- జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి

**శంకరపట్నం డిసెంబర్ 19 (జనంసాక్షి):**
శంకరపట్నం మండలంలో జాగృతి సీనియర్ నాయకురాలు ఎండి సల్మా ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలోకి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చింతిరెడ్డి జైపాల్ రెడ్డి తోపాటు సోహెల్, విష్ణువర్ధన్, మహిళ నాయకురాలు సానియా, నాజీయా, అజీత్ సోని లతో పాటు 50 మంది మహిళలు జాగృతిలో చెరారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి కండువాలు కప్పి జాగృతిలోకి  ఆహ్వానించారు. ఈసందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్  మాట్లాడుతూ తెలంగాణ జాగృతిని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడం జరుగుతుందని 2029 వరకు తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వం వహించే విధంగా జాగృతిని అన్ని విధాలుగా బలోపేతం చేస్తామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం, ప్రతిపక్షం రెండు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని కవితక్క నాయకత్వంలో జాగృతి ఒకటే గత రెండు సంవత్సరాలగా ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తుందని వారు అన్నారు. జాగృతి ద్వారానే ప్రజా  సమస్యల పరిష్కారం దొరుకుతుందని ప్రజలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, యువకులు జాగృతి అధ్యక్షురాలు కవితక్క వైపు ఆశాతో ఎదురు చూస్తున్నారని శంకరపట్నం మండలంలో కలువల ప్రాజెక్టు పునర్నిర్మానం జరిగేంత వరకు జాగృతి పోరాటం చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, మండల ఇంచార్జ్ చంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ గాలిపల్లి రత్నాకర్ చారి, జంగ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయం కు నోటీస్ బోర్డ్ బహుకరణ

**రాయికల్ ,డిసెంబర్ 19 (జనంసాక్షి):**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో కచేరి వాడ హనుమాన్ దేవాలయం కు మొట్టమొదటిసారిగా 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్ గెలిచిన సందర్భంగా... నోటీసు బోర్డు బహుకరణ హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్ గొడండ్ల రాజగోపాల్, బండారి ముత్తయ్య అనుమల్ల మల్లేశం, తోడేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు కట్టుకోమన్నారు.. బిల్లు లేదంటున్నారు.. ఇందిరమ్మ ఇల్లు బాధితురాలు : బండ బలమని..

**గంభీరావుపేట డిసెంబర్ 19 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకొచ్చినటువంటి సొంతింటి కల నెరవేరుతుంది అన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు అంతలోపే ఆ పేదింటిరాలి కల నెట్టేట ముంచింది, అధికారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాపీ ఇచ్చి ఇల్లు కడితే తీరా బిల్లు చెల్లించిన సమయంలో పొరపాటు జరిగిందని ఆ ఇల్లు నీది కాదు అంటూ అధికారులు చేతులెత్తేశారు.. వివరాలు కెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామం కు సంబంధించిన బండ బలమని భర్త శ్రీనివాస్ ఇంద్రమ్మ ఇల్లు వీరికి మంజూరు పత్రం అందజేశారని, తర్వాత బిల్లు గురించి అడిగితే బిల్లు లేదంటూ అధికారులు చెబుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇల్లు మంజూరు అయిందని బాధితురాలు ఎనిమిది లక్షలు రూపాయలు బంగారం అమ్మి అప్పులు చేసి ఇల్లు కట్టామని స్లాబ్ వరకు వచ్చిందని అందరి లాగానే ఇల్లు మంజూరు కాపీ ఇచ్చి సంబంధిత అధికారులు ఇల్లుకు ముగ్గు పోసి అందరిలాగా ఇసుక కూడా ఇచ్చారని చివరకు బిల్లు అడుగుతే ఈ మంజూరు పత్రం ఎవరిచ్చారు అంటూ.... అధికారులు ప్రశ్నిస్తున్నారని..? బాధితురాలు లబోదిబోమంటున్నారు, బాధితురాలకు వారి భర్తకు ఈ మధ్యనే ఆపరేషన్ అయిందని అప్పులు చేసి ఇంద్రమ్మ ఇల్లు కట్టమని చివరిదాకా వచ్చిన తర్వాత బిల్లు ఇప్పుడు వస్తుందని అప్పుడు వస్తుందని అధికారులు దాటేస్తున్నారని తెలిపారు, ఇంతవరకు వచ్చినా గాని ఒక్కసారి బిల్లు పడలేదని బాధితురాలు తెలిపారు, వీరికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం అధికారులు చూడాలని కోరారు.



# సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## టీబీజీకెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 19(జనంసాక్షి)** : నూరేండ్ల చరిత్ర కలిగిన సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని టీబీజీకెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి యాజమాన్యాన్ని కోరారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలను కార్మిక వర్గం ప్రతియేడు ఒక పండుగలా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. అలాంటిది ఈ సంవత్సరం తూతూ మంత్రంగా వేడుకలను నిర్వహించాలని అన్ని ఏరియాలకు సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో సింగరేణి వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలకు 41లక్షలు కేటాయించారని, అందులో భాగంగా ఆర్జీ-2 డివిజన్‌కు సుమారు 2.82 లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కేవలం 55వేలు మాత్రమే కేటాయించడం సబబుగా లేదన్నారు. కార్మికుల కష్టార్జిత సొమ్మును సింగరేణి, కాంగ్రెస్ ప్రభుత్వం అవసరపు ఖర్చులు చేస్తూ సింగరేణి సంస్థ శీతల కన్ను ప్రదర్శించటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మనువడి కోసం ఫుట్‌బాల్ క్రీడాకారుడు మేషిని రాష్ట్రానికి తీసుకవచ్చి ఆడించటానికి సింగరేణి యాజమాన్యం 10కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రచారం కోసం సింగరేణి నిధులను వాడుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు, మంత్రులు విదేశీ పర్యటనలకు సైతం సింగరేణి సంస్థ నిధులనే వాడుతున్నారని అన్నారు. గతంలో సింగరేణిలో రాజకీయ జోక్యం, సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమం, కార్పోరేట్ వైద్యం కోసం వినియోగిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా సంస్థ నిధులను వినియోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆలోచించి సంస్థ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి సంస్థను మూసీవేత కోసం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మాదాసు రాంమూర్తి, నూనే కొమురయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముస్కుల అనిల్ రెడ్డి, హరిప్రసాద్, మామిడి తిరుపతి, బండారి కమలాకర్, పర్లపల్లి రవి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్ నూ రైతులకు అవగాహన

**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు యూరియా కొనుగోలు యాప్ పైన మండల వ్యవసాయ అధికారి కాశ సందీప్ కుమార్‌శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా రైతులు దుకాణాల వద్ద నిరీక్షంచాల్సిన అవసరం లేకుండాపారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగులానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను తీసుకువచ్చిందన్నారు. యాప్ ద్వారా రైతు ఎక్కడి నుండి అయిన డిలర్ వద్దయూరియాను బుక్ చేసుకోవచ్చాన్నారు. రైతు యాప్లో సాగు చేసిన వివరాలు నమోదు చేస్తే అవసరమైన యూరియా కోటా యాప్లో కనిపిస్తుందన్నారు. ఇతరవివరాలకు కోరకు వ్యవసాయ విస్తరణ అధికాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్ జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని లింగంపల్లి గ్రామం లో విద్యుత్ ఘాతంతో మహిళా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పూరి మోహిని (24) శుక్రవారం ఉదయం బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి తల్లి గిరి ఉషాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# క్రీడలతో క్రమశిక్షణ అలవడుతోంది..

**గోదావరిఖని, జనంసాక్షి :** మైనారిటీ గురుకుల పాఠశాల..కళాశాల బాయ్స్-1 కరీంనగర్ సిఓఈ ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అటల పోటీలు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మైనారిటీ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు సుమారు 800 వరకు పాల్గొన్నారు.ఈ పోటీలు మూడు రోజుల వరకు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్, మైనారిటీ గురుకులాల సమన్వయకర్త విమల పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు.క్రీడల వలన క్రమశిక్షణ అలవాటు అవుతుందని, అంతే కాకుండా మానసిక ఒత్తిడి దూరం అవుతుందని తెలిపారు. ఆర్ఎల్‌సి విమల మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి స్పోర్టివ్‌గా ఆడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్సు అధికారి అక్రమ్‌పాషా,( పిన్సిపాళ్లు పిడిశెట్టి సంపత్,పి. చంద్రమోహన్, కుమారస్వామి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్, డిప్యూటీ వార్డెన్స్, పీడీలు, పిఈటిలు పాల్గొన్నారు.



# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- జెన్కో పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి
- బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 19 (జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ సంస్థను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసీపీ-2 డీప్ సైడ్ (ఎక్స్ టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో, సింగరేణిని పక్కన పెట్టి జెన్కోను ముందు పెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరిగిన ప్రత్యక్ష దాడిగా బీఎంఎస్ అభివర్ణిస్తోందన్నారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి జరిగిన నష్టాన్ని కార్మికులు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో కూడా అమలు చేయాలనే ప్రయత్నం కార్మికుల ఉపాధిని, సంస్థ భవిష్యత్తును, రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బీఎంఎస్ స్పష్టం చేస్తోందన్నారు. మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో "సింగరేణి బొగ్గు బ్లాక్ వేలాల్లో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. అదే సమయంలో, ఏఐయూటీసీ గుర్తింపు సంఘం, ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కూడా వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఇంత స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరికి పరాకాష్ట కాదా ఆయన ప్రశ్నించారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఏఐయూటీసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఇప్పుడు "ఐక్య పోరాటాలు" అంటూ కొత్త నాటకాలకు తెరలేపడం కార్మికులను మోసం చేయడమేనన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచి బొగ్గు గనులు సాధిస్తామని ప్రగల్భాలు పలికిన ఈ సంఘాలు, అధికారం చేజిక్కిన తర్వాత అధికార పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల నమ్మకాన్ని తాకట్టు పెడుతున్నాని, తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, సింగరేణికి న్యాయం చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా తలుచుకుంటే, బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొని సింగరేణికి రావాల్సిన ప్రతి బొగ్గు బ్లాక్‌ను సాధించగల శక్తి ఉందన్న విషయం కార్మికులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, జెన్కో వేలంపాటల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి.జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే అన్ని నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలన్నారు. .సింగరేణి మనుగడపై రాజీ పడితే, కార్మికుల నుంచి తీవ్ర ఉద్యమాలు తప్పవన్నారు. సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా సహించదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యతిపతి సారంగపాణి, పొన్నమనేని వేణుగోపాల్ రావు, వడ్డేపల్లి కుమారస్వామి, దావు రాజిరెడ్డి, మీనుగు సతీష్, కందుల మహేష్, చెన్నూరి వేణు తదితరులు పాల్గొన్నారు.